శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 29539 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.187 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.924 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## శ్రీవారి సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర సభ్యులతో కలిసి కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యురాలు అయిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శ్రీవారి సాలకట్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన ఏడుకొండలవాడు సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయప్రదానం చేశారు. వాహన సేవను తిలకించేందుకు భారీగా భక్తులు మాడ వీధుల్లోకి తరలివచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు అని, ఆరోగ్య కారకుడని ప్రకృతి చైతన్య ప్రదాత అని అర్చకులు ఈ సందర్భంగా సూర్యప్రభ విశిష్టతను భక్తులకు వివరించారు.

## కలెక్టర్ శుక్లని కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లని మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కలెక్టరేట్‌కు వచ్చిన ఎంపీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్ తో భేటీ అయ్యి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. జిల్లా సమస్యలను, చేపట్టాల్సిన అంశాలు, పెండింగ్ విషయాలపై మాట్లాడారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ అజిత వెజెండ్లని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా జిల్లాకు ఎస్పీగా వచ్చిన అజితని జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై మాట్లాడారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులు విరాళం

### - నోట్ పుస్తకాల పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్




**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పతకానికి హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. సుమారు 40 లక్షల విలువైన నోట్ పుస్తకాలు పెన్నులను కేఎల్ఎస్ఆర్ సంస్థ విరాళంగా అందించింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేయనున్నారు. ఈ మేరకు నోట్ పుస్తకాల పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాల ట్రక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌తో పాటు కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రా టెక్ లిమిటెడ్ ఎండీ కేఎల్ శ్రీధర్‌రెడ్డి, డైరక్టర్ కే.ప్రతీమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కలుగోళమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కావలి గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంభవిదేజరు గుచున్నవి నందు జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవములు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ ఉత్సవాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే దగుమాటి ని దృశ్యాలవాలతో సత్కరించడం జరిగింది.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సరస్వతి అలంకారం లో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. కావలి నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ముందుగా ఆలయంలో నూతనంగా తూర్పు వైపున ఏర్పాటు చేసిన మెయిన్ గేట్ ను ప్రారంభోత్సవం చేశారు. ఆయనకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులు కూడా ఘన స్వాగతం పలికి ఆయన వెంట ఉన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారిని మంగళ వారం రాత్రి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కుటుంబ సమేతం గా దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ ఈఓ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కొవ్వూరు జనార్ధన రెడ్డి, ఆలయ పండితులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిర్మించబోయే ఐదు వేల గుడులకు నిధులు భక్తుల నుండి వచ్చినవే

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో నిర్మించబోయే ఐదు వేల గుడులకు సంబంధించిన నిధులు భక్తుల నుండి వచ్చినవేనని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక మంత్రి వారి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల కాల పరిమితిలో రాష్ట్రంలోని దళిత గిరిజన వాడలలో 5 వేల గుడులు నిర్మించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో దేవాదాయ శాఖ మనుగడ కోల్పోయిందని మంత్రి ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేక దేవాలయాల్లో ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరిగాయని ఉదాహరణకు కొండబిట్రగుంట వద్ద రథం దగ్ధం చేయడం, ప్రముఖ క్షేత్రం అయినా అంతర్వేదిలో రథం తాగాలబడటం, అదే విధంగా నాయుడుపేటలోని ఆంజనేయస్వామి విగ్రహానికి తోకను కత్తిరించడం, విజయవాడ అమ్మవారి దేవస్థానంలో వెండి సింహాలు మాయం అవ్వడం జరిగిందని ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయని ఆయన తెలిపారు. భగవంతునికి రక్షణ, భద్రత లేకుండా ఉండిందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు విజయవాడలో కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా వేల జ్యోతుల కాంతిలో విరాజిల్లుతుందని తెలిపారు. హిందూ ధర్మ మనోభావాలు దెబ్బతినకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. హిందూ ధర్మంతో పాటు సనాతన ధర్మాన్ని కాపాడే విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. దూపదీప నైవేద్యాలకై సుమారు 5523 దేవాలయాలకు నెల పది వేల రూపాయలు చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని, అదే విధంగా అర్చకులకు కూడా జీతం పెరుగుదల జరిగిందన్నారు. వేద అధ్యాయం చేసిన వేద విద్యార్థులకు నెలకు సాంభావన కింద నెలకు 3వేల రూపాయలు చొప్పున దాదాపు 600 మందికి మూడు సంవత్సరాలు పాటు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. వేదం పవిత్రమైందని వేదాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేవాలయంలో ఉదయాన్నే ముఖ ద్వారాలు తెరిచినప్పటి నుంచి రెండు గంటల పాటు ఓంకార నాదాలు వినపడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి ఆనం తెలిపారు. ప్రతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు, సేవలు, పూజ కైంకర్యాలు ఆగమపండితుల సూచనలు మేరకే జరిగే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అనేక ఆలయాలను పునర్ నిర్మాణం చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సుమారుగా 5523 దేవాలయాలలో ధూప దీప నైవేద్యాల నిమిత్తం నెలకు పది వేల రూపాయలు కేటాయించడం జరిగిందని, అక్టోబర్ నవంబర్ నెలలో మరో వెయ్యి దేవాలయాలకు ఈ పథకం విస్తరించడం జరుగుతుందన్నారు. నెల్లూరు నుండి తూర్పు గోదావరి వరకు ఉన్న దేవాలయాలలో 33 శాతం ఆలయం నుండి 61 శాతం దేవాదాయ శాఖ నుండి ప్రభుత్వం చెల్లిస్తుందని తద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆంధ్రాలో మూడు జిల్లాలు రాయలసీమలోని నాలుగు జిల్లాలలో 20 శాతం దేవాలయ నిధులు 80 శాతం ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ, ట్రైబల్ ఏరియా ప్రాంతాలలో 10 శాతం దేవాలయ నిధులు 90శాతం ప్రభుత్వ నిధులతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదే విధంగా అటవీ ప్రాంతంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి 100శాతం నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మాన్ని సనాతన ధర్మం యొక్క ప్రాసత్యాన్ని తెలిపే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 210 దేవాలయాల్లో సీజీఫ్(కామన్ గుడ్ ఫండ్) నిధులతో అభివృద్ధి పనులను సుమారు 232.75 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. అందులో 30శాతం దేవాలయాలు, భక్తుల నుండి వచ్చిందేనని ఆయన తెలిపారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరాలలో ఆలయాల నిర్మాణ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఆదాయం ఉన్న గుడిలో సుమారుగా 1153 ఉన్నాయని, అందులో 926 దేవాలయాలకు పాలక వర్గాలను ఏర్పాటు చేసే విధంగా నోటీఫికేసన్ జారీ చేయడం జరిగిందని, కాల పరిమితి ఇంకా ఉన్న వారిని ఉంచడం జరిగిందని తెలిపారు. 25 లక్షల నుండి ఒక కోటి రూపాయలు ఆదాయం ఉన్న దేవాలయాలు 218 ఉన్నాయన్నారు. అందులో 167 దేవాలయాలకు పాలక మండలి ఏర్పాటుకు నోటీఫికేషన్ జారీ చేయడం జరిగిందని 67 దేవాలయాలకు పాలకమండళ్ల నియమించడం జరిగిందన్నారు. కోటి రూపాయల నుండి ఐదు కోట్ల ఆదాయం ఉన్న దేవాలయాలు 75 ఉన్నాయన్నారు. 58 దేవాలయాలకు నోటీఫికేషన్ జారీ చేయడం జరిగిందని, అలాగే 22 దేవాలయాలకు పాలకమండలి నియమించడం జరిగిందన్నారు. డిసెంబర్ మార్చి నాటికి అన్ని దేవాలయాల్లో పూర్తి స్థాయిలో పాలక మండలి ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి ఆనం తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

### రూ 5 కోట్లతో ఆలయప్రాంగణంలో ధ్యానమందిరం ఏర్పాటుకి చర్యలు



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త-విద్య :** రూ.5 కోట్ల వ్యయంతో స్థానిక రాజరాజేశ్వరి గుడి ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలంలో ధ్యాన మందిరం కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రాజరాజేశ్వరి గుడిలో దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి మంత్రి ఆనం పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు మేళతాళాల మధ్య పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు .

**మంత్రి ఆనం మాట్లాడుతూ**

ధ్యాన మందిరం, కళ్యాణ మండపం ఏర్పాటుకు అవసరమయ్యే రూ.5 కోట్లలో కోటి రూపాయలు దాతలు ఇవ్వనున్నారని, మిగిలిన రూ.4 కోట్లు దేవాదాయ శాఖ సమకూర్చడం జరుగుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ కోరిక మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గతంలో జరిగిన అనేక అపచారాలను పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆలయంలో అధ్యాత్మిక శోభ కనిపించే విధంగా చర్యలు చేపట్టనున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేశామని తెలిపారు. వాసవీ కన్యకా పరమేశ్వరి నిర్మాణాన్ని పెనుగొండ గ్రామంలో ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. ఆదాయం లేని సుమారు 5 వేల పైచిలుకు చిన్న ఆలయాలకు ప్రతిరోజు ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేలు అందజేయడం జరుగుతున్నదని, దీనికి సంబంధించి నిధులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఆగమ పండితుల సూచనల మేరకే ఆలయాల్లో పూజాధికాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. వేదాధ్యయనం చేసిన వేద పండితులకు వారికి నెలకు మూడు వేల వంతున 600 మందికి అందజేసే విధంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆలయ అర్చకులకు రూ.15 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణుల ఉండాలని చట్టాన్ని సవరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోవూరు జనార్దన్‌రెడ్డి, అలయ సిబంది తదితరులు పాల్గొన్నారు .

## జీఎస్టీ 2.0పై ప్రజలకు అవగాహన అవసరం

### - ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** పేద, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించే నిమిత్తం జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సోమసుందర ప్రసాద్ తదితరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 8 జీఎస్టీపై నిర్వహించే అవగాహన సదస్సుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని ఆహ్వానించారు. జీఎస్టీ 2.0 పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కర పత్రాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. నిత్యావసరాల ధరలు తగ్గడంతో పాటు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి బాధితులకు వరం

### - కోటి 1లక్ష 75 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**వింజమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** సీఎం సహాయనిధి అనారోగ్య బాధితులకు వరం లాంటిదని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నాయకుల బాధితుల సమక్షంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 122 బాధితులకు గాను కోటి 1 లక్ష 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీఎం సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సుమారు నాలుగు కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్యం అందని బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి కదిరి రంగారావు, నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సీహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్‌రెడ్డి, పోలినేని చంద్రబాబునాయుడు ,కప్ప ప్రభాకర్, పేలపూడి వెంకటరత్నం, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు ఉండేలా గురవారెడ్డి, చింతల శ్రీనివాసులు, గణపం సుదర్శనరెడ్డి, చీమల తాతయ్య, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, బొల్లినేని రామారావు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, చీకుర్తి రవీంద్రబాబు, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, నల్లిపోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లిపోగు రాజు, దాసరి అశోక్, పోలినేని రమేష్, సందిరెడ్డి నాగేశ్వరరావు, యారవ కృష్ణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, చింతా సుబ్బారెడ్డి, రామలక్ష్మణులు తదితరులు ఉన్నారు.

## మాలకొండ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యమే నాధ్యేయం

### ప్రభాతవార్తతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 30, ప్రభాతవార్త** మాలకొండ దేవాలయంలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల మాలకొండలో నెలకొన్న పరిణామాలను వివరించారు.రూ.100ల ప్రత్యేక దర్శనాన్ని రూ.500లకి పెంచినట్లు కొన్ని ప త్రికలు అబద్ధపు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు.ఉచిత దర్శనంతోపాటు ప్రత్యేక దర్శనం ద్వారా స్వామివారిని దర్శించే అవకాశం గత కొంతకాలంగా కొనసాగుతుందన్నారు.ఇందులో ఎటువంటి మార్పులు చేర్పులు లేవన్నారు. అయితే అత్యవసరమైన భక్తుల సౌకర్యం నిమిత్తం ఇద్దరు భక్తులకు రూ.500ల అంతరాలయ దర్శనం టికెట్ ఏర్పాటుకు రీజనల్ జాయింట్ కమీషనర్ ప్రతిపాదనలు చేశారని తెలిపారు.వాస్తవానికి ఈ ప్రతిపాదనలు వలన స్వామివారి ఆదాయ వనరులు పెంపొందడంతోపాటు భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఈ ప్రతిపాదనలు ప్రారంభదశలోనే ఉండగానే కొన్ని పత్రికలు అవగాహనలేని ప్రచారం చేయడం వలన ఇటు భక్తులను తప్పుదోవ పట్టించినట్లయిందన్నారు. ఆలయ అభివృద్ధితోపాటు భక్తుల సౌకర్యానికి అవసరమైన అన్ని రకాల సూచనలును నిబందనల మేర అమలుకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.అదేవిధంగా గోశాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆలయంలో పనిచేసే సిబ్బంది జీతాలు పెంపుదలతోపాటు అనేక కోట్లాదిరూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి వివరించారు.

## దుర్గాదేవి అలంకారంలో కామాక్షిదేవి



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు కాలం పద్మనాభరెడ్డి, జ్యోతమ్మ వ్యవహరించారు.

## బోర్డు అనుమతులు లేనిపొగాకు నారు కొనవద్దు, పెంచవద్దు



**కలిగిరి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** పొగాకు బోర్డులో రిజిష్టర్కాని రైతులు నారు మళ్ల పెంచినా, వారివద్ద రిజిష్టర్ చేసుకున్న రైతులుపొగానారుకొన్నా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతా యని కలిగిరి పొగాకు బోర్డు అధికారులు స్పష్టం చేశారు.మంగళవారం బోర్డు అధికారులు దుత్తలూరు కమ్మువా రిపాళెం ,లక్ష్మీ పురం ,రాచవారిపల్లి ,బ్రహ్మేశ్వరం తదితర గ్రామాలలో పొగాకునారుమళ్ల పరిశీలించారు.పొగాకు నారుమళ్లపెంచే రైతులకు నారుమళ్లపై అవగాహన కల్పించారు. ఈసందర్బంగా కలిగిరి పొగాకు వేలం నిర్వాహణాధికారి శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో వర్షాభావ ప్రభావం అధికంగా ఉండి అదిక వేడి వస్తుందన్నారు.ఈ క్రమంలో నారు మళ్లలో అదికంగా 'మాగుడు' తెగులు సోకే అవకాశం అధికంగా ఉందన్నారు.రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని మైల దుత్తద్రావణం పిచికారీచేయడం వల్ల మాగుడు తెగులు నివారించవచన్నారు.పొగాకు బోర్డు ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ మాట్లాడుతూ పొగాకు బోర్డు చట్టం 1975 ,10,,ఎ(1)ప్రకారం రైతులు నారుమళ్ల పెంపకానికి పొగాకు బోర్డు అనుమతులు పొందాలన్నారు.సెక్షన్ 10,(2) ప్రకారం బోర్డు అనుమతులు తీసుకున్న రైతులుతప్ప వేరే రైతులు నారుమళ్ల పెంచకూడదు, అమ్మకూడదన్నారు.కనుక నారుమళ్లను ప్రత్యేక అధికారుల బృదం అప్పుడప్పుడూ తనఖీలు చేయడం జరుగుతుందన్నారు.నారు రిజిష్టర్ రైతులకు కాకుండాఇతర రైతులకు అమ్మరాదన్నారు.అనుమతులు లేకుండా నర్సరీలు సాగు చేసినా, నారు అమ్మినాఅలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు బోర్డు అనుమతులు తీసుకొని ఉత్తమ యాజమాన్యపద్ధతులు అవలంబించి మేలైన, ఆరోగ్యకరమైన పొగాకు పెంచి రైతులు లబ్ది పొందాలన్నారు. ఈకార్యక్రమంలోజి. హజరత్బాబు, వి. వెంకటేష్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛతా హి సేవా



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల సూచనలతో కావలి ఆర్టీసీ బస్టాండ్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్స వాల్లో భాగంగా మంగళవారం స్వచ్ఛత హీ సేవ అనే స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ రెండవ తేది గాంధీ జయంతి వరకు సేవా పక్షోత్స వాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా పట్టణంలో కావలి ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ పరిసరాలను సుప్రపరచడం జరిగిందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వంటి బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచటం, పారిశుధ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పనిచేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ మేనేజర్ కు పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా ఉపాధ్యక్షులు పూనూరు మాధవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు పరుసు మధు,పాతపాటి వెంకట రమణ రెడ్డి,జిల్లా సేవా పక్షోత్స వాల కో కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ , సుందర శెట్టి సుజి,కార్యదర్శి మట్టా మల్లికార్జున, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు మంగమురి వెంకట రెడ్డి, బచ్చు లక్ష్మీ ప్రసన్న , మేదరమెట్ల మణి దీప్, దేవాండ్ల రాకేష్, పాశం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్స వములు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ ఉత్సవాలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గు మాటికి ఘన స్వాగతం పలికి ఆయనను దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు.ఆలయంలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలను తిలకించారు. చిన్నారులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.. దసరా నవరాత్రుల విశేషాలను భక్తులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు వీరాస్వామి, ఉపాధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్ ప్రారంభించిన వైసిపి నాయకులు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని వైసిపి కార్యాలయంలో కోవూరు నియోజకర్గం ఇన్చార్జి,పరిశీలకులు అనీల్బాబు,సీనియర్ నాయకులు గొల్లపల్లి విజయ్కుమార్, మాట్లాడుతు వైసిపి రాష్ట్ర వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి సెప్టెంబర్ 24 వ తేది ఒక సమావేశం ఏర్పాటు చేసి డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగానికి అడ్డుకట్టు వేసేందుకు,వైసిపి నాయకులను,కార్యకర్తలను కాపాడుకునేందుకు ఈడిజిటల్ బుక్ ఉపయోగపడుతుందని అన్నారు.వైసిపి కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే డిజిటల్ బుక్లో క్యూఆర్ కూడు ద్వారా పూర్తి స్దాయిలో వివరాలు తెలియజేయాలని అన్నారు. వైసిపి నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవ్వర్ని విడిచిపెట్టే ప్రసక్తె లేదని చెప్పారు. 6 సార్లు ఎమ్మేల్మే అయిన మాజీ ఎమ్మేల్మే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి ఇల్లు ద్వంసం చేసి, తిరిగి ఆయనపైనే కేసు పెట్టడం ఎంత దారుణమని అన్నారు. 2029లో వైసిపి తప్పకుండా అధికారంలో కి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.జడ్పిటిసి లత, లీగల్ సెల్ అద్యక్షులు చెంచురెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ చీమల రమేష్బాబు,కౌన్సిలర్,టౌన్ అద్యక్షులు షేక్ షాహుల్, బుచ్చి రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలా, యానాదిరెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, కౌన్సిలర్ కంఠా అనంతమ్మ, కౌన్సిలర్ జయంతి, రేబాల మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, సుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,మహిళా నాయకురాలు తేజా, పిడుగు మధు, శ్రీనివాసులురెడ్డి, చింతం చలపతి, అనూదీప్రెడ్డి, బాలకృష్ణా వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచాముండేశ్వరి అమ్మవారికి, కాలబైరవ స్వామికి దీపపు స్టాండ్ బహుకరణ



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని గంగపట్నం శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం కి.శే కర్పూరం శంకర్రెడ్డి జ్ఞాపకార్థం భార్య జ్యోతి కుమారుడు దినేష్ కుమార్రె సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి అదే విధంగా కాలబైరవ స్వామికి అవసరమైన దీపపు స్టాండ్లను బహుకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో తాము ఆలయానికి అవసరమైన దీపపు స్టాండ్లను బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల కృష్ణారెడ్డి, కొండూరు సుధాకర్రెడ్డి, పుటికం సూర్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జీఎస్టీ ఫలాలు



**వింజమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0తో ఇంటింటికి జీఎస్టీ ఫలాలు అందనున్నాయని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలు అందుకోనున్నారని ఆయన తెలిపారు. జీఎస్టీ 2.0తో నిత్యవసరాలు ఔషధాలు స్టేషనరీ వస్త్రాలు క్రీడా వస్తువులు రవాణా మహిళలకు చిన్నారులకు సంబంధించిన వస్తువులపై పన్నులు తగ్గాయి అన్నారు. దాంతో అన్ని వర్గాలకు ప్రయోజనాలు పొందే వీలుంటుందని అన్నారు. అంతే కాకుండా వ్యవసాయం ఎంఎస్ఎంఈలు చేనేత ఉత్పత్తులు ఆక్వా విద్యారంగం భీమా ఎలక్ట్రానిక్స్ ఈ కామర్స్ భవన నిర్మాణ రంగం టూరిజం ఆదిత్యా రంగం రవాణా లాజిస్టిక్ క్రీడా పరికరాలు పునరుత్పాదక విద్యుత్ ఆటో మొబైల్స్ వాటిపై తగ్గింపు ధరలకు కొనుగోలు చేయవచ్చన్నారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్దిపై ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం దృష్ట్యా చేపడుతున్న కార్యక్రమాలను ప్రక్కదోవ పట్టించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆ పార్టీ ప్రయత్నాలను కూటమి నేతలు తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో దసరా మహోత్సవం



**వింజమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని నీలగిరి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ గుహ మల్లేశ్వర శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో గురువారం విజయదశమిని పురస్కరించుకుని దసరా మహోత్సవం నిర్వహించబడుతుందని, ఆలయ చైర్మన్ లెక్కల కాంతారెడ్డి పేర్కొన్నారు. విజయదశమి రోజు స్వామివారికి అభిషేకములు, పూజలు నిర్వహిస్తారని అనంతరం గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ఆలయంలో త్రయంబిక దేవిక కుంకుమార్చన నిర్వహించడం జరుగుతుందన్నారు. కుంకుమార్చనలో పాల్గొని మహిళా భక్తులకు అవసరమైన పసుపు, కుంకుమ రవిక తదితర సామాగ్రిని అందిస్తామన్నారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని దుర్గామాత కృపాకటాక్షములను పొందగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండి శాంతయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య



**వెంకటాచలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెముదు గుంట పంచాయతీలోని నక్కల కాలనీ సమీపంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. నెల్లూరు నగరంలోని బుజబుజ నెల్లూరుకు చెందిన వల్లూరు మల్లికార్జున్ (55), హత్యకు గురైనట్లు స్థానికులు గుర్తించి వెంకటాచలం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంకటాచలం సిఐ సుబ్బారావు ఎస్సై ఆంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకొని హత్య కారణాలు ఆరా తీశారు. మృతదేహంపై మొఖం మీద చేతి మీద తీవ్ర గాయాలు కావడంతో హత్యగా నిధారించుకున్నారు. డాగ్స్ స్పాట్, వేలిముద్ర నిపుణులతో, మృతదేహం వద్ద పరిశీలించారు. సంఘటన స్థానాన్ని పరిశీలించిన రోలర్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు హత్య జరిగిన ప్రదేశానికి డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలి



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని కావలి ఏరియా వైద్యశాల డాక్టర్లు తెలియజేశారు. నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం రక్తదానంపై కావలి ఏరియా వైద్యశాల డాక్టర్లు, నర్సులు, సిబ్బంది రక్తదానంపై అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కావలి ఏరియా వైద్యశాల నుండి సెల్ఫీ పాయింట్ వరకు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల డాక్టర్లు డాక్టర్ విజయవాణి, ఆర్. ఎం.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ హరిత, డాక్టర్ హాలీ మోలాలిలు మాట్లాడారు నేడు జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానాన్ని చేయాలని కోరారు. మీరిచ్చే రక్తం ఏరియా హాస్పిటల్ నందు గర్భవతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కనుక ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సాయి విఠల్,వి సేవ ఫౌండేషన్ బ్లడ్ మోటివర్ వినయ్ కుమార్,వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో పాత రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలి



**కావలి,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కావలి పట్టణం లోని శ్రీసాయి డిగ్రీ కళాశాల లో మంగళవారం బి.సి.ఇ.యఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బి.సి.ఇ.యఫ్ నేత వి. మాధవ అధ్యక్షతవహించి మాట్లాడారు తరతరాలుగా బి.సి లకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. పాత రిజర్వేషన్ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బి. సి.ఇ.యఫ్ నేతలు అన్నం. శ్రీను, వాసిలి. సురేష్, తుమ్మారవి, రత్నం,పి. మాధవ, వై. ప్రభాకర్, పి. చెన్నక్రిష్ణయ్య, నరసింహారావు, రమణయ్యతదితరులు మాట్లాడారు.బి. సి ఉద్యోగ, నిరుద్యోగుల హక్కుల సాధనకు ఏర్పడిన రిజిస్టర్ సంఘం బి. సి. ఇ. యఫ్ అని వివరించారు. బి. సి లకు ఎక్కడ అన్యాయం జరిగినా సంఘటితంగా ఎదుర్కొంటామని ఉద్ఘాటించారు. గతంలో బి. సి సంఘాల మీద చిన్న చూపు ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి పూర్తి గా మారిందన్నారు.బి. సి నిరుద్యోగ, ఉద్యోగులకు నష్టం జరిగినప్పుడు ప్రశ్నించే పరిస్థితి గతంలో ఉండేది కాదన్నారు. ప్రస్తుతం జనాభా లో అధిక శాతంగా ఉన్న బి. సిలు వారికి జరుగుతున్న అన్యాయాలను లోతుగా పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా మాజీ ప్రధాని వి.పిసింగ్ ప్రసాదించిన 27శాతం రిజర్వేషన్ ల సమయంలో అల్ల కల్లోలాలు సృష్టించారని, కానీ ఎలాంటి యాజిటేషన్ లేకుండా స్వల్ప జనాభా ఉన్న ఆధిపత్య కులాలకు పదిశాతం రిజర్వేషన్ లను కట్టబెట్టడం ఆశ్చర్యం గా ఉందన్నారు, మొదటితరంలో ఉద్యోగాలు తీసుకునే సమయంలో ప్రభుత్వాలు,రిజర్వేషన్ లను కత్తిరించడం అన్యాయం అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన డియస్సి, పోలీస్ రిక్రూట్మెంట్ మెంట్ తదితర ఉద్యోగాలలో హోరిజంటల్, ఇ. డ. బ్ల్యూ. యస్ తదితర విధానాలలో రిజర్వేషన్ వర్గాలు, మహిళలు నష్ట పోయారని రాబోయే నియామకాలలో ఆ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత బి. సి. ఇ. యఫ్ మీద ఉందన్నారు. బి. సి రిజర్వేషన్ లపై అవగాహన సమావేశాలు ముమ్మరం చేస్తామన్నారు. బి. సి భావజాలం పెంపొందించేందుకు స్టడీ సర్కిల్స్ ను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు బి సి ఇ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసిలి సురేష్,ట్రెజరర్ గుమ్మడి వెంకటరత్నంల ఆధ్వర్యంలో బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నెల్లూరు జిల్లా నూతన కమిటి ఎన్నిక గౌరవాధ్యక్షులు ఏపూరి ప్రభాకర్, అధ్యక్షులు తుమ్మారవి, ప్రధాన కార్యదర్శి పి. చెన్నక్రిష్ణయ్య,కోశాధికారి ఈ బాలరాగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై రమణయ్య, ఉపాధ్యక్షులు నరసింహారావు, వెంకటయ్య తదితరులు సహాయం కార్యదర్శులు వేణు ,నాగనరసింహులు తదితరులు, మహిళా కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## మహిళ మెడలో బంగారు చైను చోరీ



**మనుబోలు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఓ మహిళ మెడలో బంగారు చైన్ ను చోరి చేసిన సంఘటనలో మనుబోలు కే ఆర్పురంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మల్లి అనిత స్దానిక ఓ దుకాణంలో పనిచేస్తుంది . సాయంకాలం విధులను ముగించుకొని ఇంటికి వస్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్పై వచ్చి మెడలోని రెండు సవర్లు బండారు చైను లాక్కొని మోటార్ సైకిల్పై పరారయ్యారు. పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఎస్ఐ రాకేష్ సంఘటనా స్దలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మంగళవారం సాయింత్రం సిఐ శివరామకృష్ణారెడ్డి సంఘటన స్దలాన్ని పరిశీలించి బాధితురాలి తో మాట్లాడి త్వరలోనే నిందితుడ్ని పట్టుకుంటామని తెలిపారు.

## దుర్గాదేవి అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రాజు మంగళవారం శ్రీకామాక్షితాయి అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవచనం, కలశపూజ, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహానవావరణ పూజలు నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాట నృత్య ప్రదర్శన, విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలలోభాగంగా భరత నాట్యం వేశారు.




## అభివృద్ధి పనులపై మంత్రి "ఆనం" సమీక్ష



**ఆత్మకూరు,సెప్టెంబరు30,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు తాగునీరు-సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు, చేపట్టాల్సిన చర్యలు, రోడ్లు- ఆరోగ్య సేవల విస్తరణ తదితర అంశాలపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం ఆత్మకూరులోని ఆర్అండ్బి గెస్టుహౌస్లో సమీక్షా సమావేశం నిర్వహించి సమీక్షించారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో పారదర్శకత, వేగంగా ఉండేలా పథకాలు ముందుకు సాగాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తనకు ప్రథమ కర్తవ్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొందేలా కృషి చేస్తానని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆత్మకూరు , అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టల పరిధిలో ఇటీవల ఎంపికైన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు మంత్రి ఆనం చేతులమీదుగా సిడిపిఒలు పి.సునీలత, ఎం.పద్మావతిల ఆధ్వర్య ంలో నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డిఒ బి.పావని, మున్సిపల్ ఛైర్పర్సన్ జి.వెంకటరమణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్రెడ్డి , పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ,మున్సిపల్ కమీషనర్ సి.గంగా ప్రసాద్, ఎఎంసి ఛైర్మెన్ ఆరికట్ల జనార్ధన్నాయుడు, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు, టిడిపి నాయకులు దావా పెంచలరావ్, పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్రెడ్డి , తోడేటి వెంకటయ్య, సొసైటీ అధ్యక్షుడు యర్రమల చిన్నారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాస్యాదవ్, మున్సిపల్ వైస్ఛైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ గౌస్బాషా, గందళ్ళ వేణు , పలువురు టిడిపి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనికేపల్లెమ్మకు ప్రత్యేక పూజలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో కలిసి ఉన్న అనికేపల్లెమ్మకు నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా నవరా త్రులలో భాగంగా తోటపల్లిగూడూరు మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలో వెలసి ఉన్న ఉనికి పుల్లమ్మ నవరాత్రులలో 9వ రోజు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వచ్చిన భక్తులకు అందజేస్తున్నారు. అనికేపుల్లమ్మ గ్రామ దేవతకు ప్రతి రోజు ఏఎంఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఇండియన్ లిమిటెడ్, ఎస్ ఎస్సీ కనస్ట్రక్షన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో అమ్మవారికి జరిగే పూజా కార్యక్రమాలను పాపిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ కదురు సుబ్బయ్య పర్యవేక్షణలో ఈ పూజలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలను ఆలయ పూజారి గంపల పెంచలయ్య పూజా కార్యక్రమాలు చేసి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తూ వచ్చారు. ఈ కార్యక్రమంలో తోలేరు సుధాకర్, ముత్తుకూరు రవి, తోడేటి రాజా, కొలవల్లి ప్రసాద్, గంపల వెంకట స్వామి, తోడేటి మధు, కలువాయి వెంకయ్య, కొల్లపల్లి ప్రతాప్ అన్న, సుబ్రహ్మణ్యం, తోడేటి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ కు భారీ విరాళం ప్రకటించిన పచ్చిపులుసు వెంకన్న



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రొటేరియన్ పచ్చిపులుసు వెంకటేశ్వరరావు(పచ్చిపులుసు వెంకన్న) రెడ్ క్రాస్ నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు మూడు లక్షల భారీ విరాళం ప్రకటించారు. మంగళవారం అయన రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను సందర్శించి తలసేమియా బాధిత చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల మందుల కోసం పదివేల రూపాయలు అందజేశారు. రెడ్ క్రాస్ సభ్యులు వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, డాక్టర్ పామూరు శ్రీధర్, కల్లయ్య, కనమర్లపూడి భార్గవ, బియస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య, చంద్రప్రభ వాహనాలపై దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వరుడు



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ లో వెలసి ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో,జరిగే విధంగా ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. శ్రీ వెంకటేశ్వర స్వామి మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహన ఉత్సవం సాయంత్రం చంద్రప్రభ వాహన ఉత్సవం నందు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. స్వామి వారి ఊరేగింపు పురవీధుల్లో ఎంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా శ్రీ వెంకటేశ్వర నామ స్వరంతో మారు మోగింది.భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. బృందావనం కాలనీ మహిళలు చేసిన కోలాటం ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఆలయ కమిటీ బాధ్యతలు అన్ని వసతులు కల్పించడం జరిగింది.

## గిరిజన మహిళలకు చీరలు పంపిణీ



**చేజర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో భారతీయ మహాసేన ఆద్వర్య ంలో సోమవారం జరిగిన మహిళలకు చీరలు పంపీణి చేశారు.ఈ సందర్బంగా బిఎంఎస్ నాయకులు మేరువ మార్కుం డేయులు వర్దంతి సందర్బ ంగా చేజర్ల గిరిజన కాలనీలో మహిళలకు చీరలు పంపీణి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ మహాసేన అద్యక్షులు జువ్విగుంట బాబు,మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, నాయకులు మేరిగ యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## టంగుటూరి జయశ్రీ బృందంచే కీర్తనలు



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవములు సందర్భంగా మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారు దుర్గాదేవి అలంకారంలో మంగళవారం భక్తులకు దర్శనంఇచ్చారు.అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం టంగుటూరి జయశ్రీ బృందం వారిచే అన్నమాచార్య మరియు అమ్మవారి సంకీర్తన భక్తి గీతాలతో కార్యక్రమం ఆద్యంతం అలరించింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో వెలసి ఉన్న కన్యకాపరామేశ్వరి, బలిజ మహాలక్ష్మీ మ్మ ,కనకమహాలక్ష్మి మ్మ ఆలయాలను మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి దర్శించుకు న్నా రు. అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా కన్యకాపరామేశ్వరి ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. శరన్నవరాత్రి ఉత్సవా లు కన్నుల పండుగగా సాగుతున్నాయని రమాదేవి తెలిపారు. నిమ్మకాయల అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవటం అదృష్టంగా భావి స్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రమాదేవి ఆధ్వర్యంలో 310 పేజీలతో అమ్మవారి సావనీర్ ని కమిటీ ఆవిష్కరించింది. అమ్మవారి పాదుకలను తయారు చేయించి భక్తులకు పంపిణీ చేస్తున్న పాల కమండలికి రమాదేవి అభినందనలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి స్తున్నట్లు పొంగురు రమాదేవి తెలిపారు..దుర్గామాత మీ జీవితంలోకి ఆనందం, శాంతి, మరియు విజయాన్ని తీసుకురావాలని కోరుకున్నారు..

## అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని గాంధీకి విజ్ఞప్తి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఎండి కార్యాలయం స్పందించదు.. అజయ్ జైన్ జీ మీరైనా జోక్యం చేసుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయండి.. అంటూ కలెక్టరేట్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి సీనియర్ నేత మిడతల రమేష్ వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. రాష్ట్రంలో పూర్తయిన 8 లక్షల గృహాలు అసంపూర్ణంగానే ఉన్నాయని. కనీస వసతులు లేనందున లబ్ధిదారులు చేరేందుకు ఇష్టపడడం లేదని లేవట్ల లెవెలింగ్‌లో సుమారు 201 కోట్లు ఖర్చు చేశారని. తట్టేడు మట్టి వేయకుండా లెవలింగ్ నిధులు దారి మళ్లించారు. 15 అధికారులకు మిగత సొమ్ము కాంట్రాక్టర్లు పంచుకున్నారని రమేష్ తెలిపారు. స్టీల్ కొనుగోలులో బయట బహిరంగ మార్కెట్లో టన్ను 58,000 ఉంటే అనవసరంగా అధిక ధరలకు 73 వేల నుండి 63 వేల మధ్యలో కొనుగోలు చేసి కేంద్ర నిధులు దుర్వినియోగం చేశారని, 100 కోట్లవరకు అధికారులకు ముడుపులందయని సమాచారం. రాష్ట్ర గోడౌన్లలో తుప్పు పట్టి నిరుపయోగంగా వున్నా నిల్వ ఉన్న స్టీల్ 115 కోట్ల విలువ చేస్తుందని ఎవరు అడగకపోయినా బిఎల్ స్టేజిలో అడ్వాన్స్ పేమెంట్లు 300 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ఆ విలువ కలిగిన పనులు జరగలేదని, బేస్ మెంట్ల స్టేజిలో ఆదాయం పొందిన కాంట్రాక్టర్లు అడ్వాన్సులు తీసుకొని పనులు వదిలేశారని అన్నారు. సిఆర్‌డిఏ అమరావతి పరిధిలో కూటమి ప్రభుత్వం 25 లేఔట్ రద్దు చేసింది. బేస్మెంట్ స్టేజీలో 20 కోట్లు అడ్వాన్స్ పేమెంట్ ఇచ్చారు. ఆ పేమెంట్స్ రికవరీకు ఎవరు జవాబుదారితనం వహించే పరిస్థితి లేదని ఇసుక ఉచితమన్నారు. ఇంటికి 15000 రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఆన్లైన్‌లో కనిపించకుండా ముందస్తు ఒప్పందంతో మైనింగ్ శాఖకు మళ్ళించి జేపీ వెంచర్ కు 950 కోట్లు చెల్లించారని, గృహాలకు పెయింట్లు కొరకు 86 లక్షలుకు కొనుగోలు చేశారు. వాస్తవంగా పెయింట్స్ ఎవరికి ఇవ్వలేదు. లబ్ధిదారుల నుండి ఇంటికి 245 వసూలు చేశారని అన్నారు. ఒన్లీ ఆర్ట్స్‌కు సుమారు 11 కోట్లు చెల్లించారు. ఏ ఇంటికి స్టిక్కర్లు ఇవ్వకుండా ఇంటికి 1100 వసూలు చేస్తున్నారు. తలుపులు ద్వారా బంధనాలు కిటికీలు సానిటరీ మెటీరియల్, వాటర్ ట్యాంక్, ఎలక్ట్రిఫికేషన్ వీటికి 370 కోట్లకు పైగా ఖర్చు చేశారని, ఫైనల్ బిల్లు చేసిన ఇలలో ఈ మెటీరియల్ కనిపించలేదు అన్నారు. పలు పర్యాయాలు ఎండి కార్యాలయం దృష్టికి నాణ్యమైన ఇల్లు కొరకు, అధికారుల అక్రమాలు అవినీతిపై ఫిర్యాదులు చేసిన ఎండి కార్యాలయం స్పందించడానికి ఇష్టపడడం లేదన్నారు. సీనియర్ మోస్ట్ ఐఏఎస్ హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా జోక్యం చేసుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి, పూర్తిస్థాయిలో నిర్మించిన గృహాలు లబ్ధిదారులకు అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి.. గాంధీకి విజ్ఞప్తి చేసిన ఈ కార్యక్రమంలో అల్లూరు నాగేంద్ర సింగ్, సృజన, పద్మ, బుధవరపు బాలాజీ, రాములు యాదవ్, నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పందిటి సుబ్బయ్య



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హిమాన్షు శుక్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మంగళవారం కలె క్టర్ కార్యాలయంలో తమ ఛాంబర్‌లో కలెక్టర్ శుక్లాకు శాలువా కప్పి పూల మొక్కను అంది ంచారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్యతో పాటు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్‌టీ 2.0 సంస్కరణలపై ఉమ్మారెడ్డిగుంటలో టిడిపి అవగాహన కార్యక్రమం

**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ ఉమ్మారెడ్డిగుంటలో జీఎస్‌టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు. జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో అన్నివర్గాల ప్రజలకు ఊరట కలిగిందని, రేట్లు తగ్గడం వల్ల సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్థానిక వ్యాపారులు, దుకాణదారులు, ప్రజలకు జీఎస్‌టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించామని, ధరల తగ్గింపుతో వ్యాపారాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సంస్కరణల ద్వారా పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, బ్యూటీ ప్రోడక్ట్స్, నిత్యావసరాలు సహా 83 రకాల వస్తువుల ధరలు తగ్గడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపును ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్ తీసుకున్న నిర్ణయంగా అభివర్ణిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతు తెలపడం ద్వారా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, 21వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చాన్ భాష, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి అంగన్వాడి అధ్యక్షురాలు చీకవోలు శాంతి, టిడిపి నాయకులు కంటే సాయి బాబా, కోటి రెడ్డి, ఖాదర్ భాష, కృష్ణ మోహన్ రెడ్డి, సురేష్ నాయుడు, ప్రకాష్, ప్రసాద్, మణికంఠ, టీ. శ్రీనివాసులు, సురేష్, ఆనంద్, బాలకృష్ణ, అనిల్, శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల గుర్తింపును కొనసాగిస్తున్నాం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేసే పక్రియను కొనసాగిస్తున్నామని వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు దారులుగా ఉన్న వారుతమ పరిధిలోని సచివాలయాలను సంప్రదించి వ్యవసాయ శాఖ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి వద్ద నమోదు చేసుకుంటే, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది నెల్లూరు జిల్లాలో నమోదైన 6000 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేశామని వివరించారు. కౌలు రైతు కార్డు పొందిన వారు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రాయితీలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఎస్సీ కాలనీలో బీజేపీ నేతలు దుప్పట్లు పంపిణీ



**ఉదయగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ వెం కట్రావుపల్లి ఎస్సీ కాలనీలో 60 మంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు. ఈ సంద ర్భంగా సోమవారం బీజే పీ నాయకులు మూలే బాల కృష్ణారెడ్డి మాట్లా డు తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దీన దయాల్ ఉపాధ్యాయులు పుట్టిన రోజు సందర్భంగా పార్టీ పిలుపు మేరకు 15 రోజులు పాటు అనేక సేవా కార్యక్రమాలతో ఈ పక్షోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగ ంగా వెంకట్రావుపల్లి ఎస్సీ కాలనీలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. సర్పంచ్ నెల్లూరు వెంకటస్వామి నాయుడు, బీజేపీ నాయకులు కార్తీక్, రాము తదితర బీజేపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా పశు వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు, లేగుంటపాడు గ్రామాల్లో ఉన్న పశు వైద్యశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతవరకు వేశారు.. మినీ గోకులం షెడ్లు ఎన్ని పూర్తయ్యాయి అనే విషయాలపై ఆరా తీశారు.. అదేవిధంగా మేలుజాతి పశు ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసిన సెక్స్ సార్టెడ్ సెమన్ కూడా ఆయన పరిశీలన చేపట్టి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** భార్య భర్తల నడుమ ఏర్పడిన స్వల్ప వివాదం భర్త ఆత్మహ త్యకు దారితీసింది. పోలీసుల కథనం మేరకు స్థానిక భగత్ సింగ్ కాలనీకి చెందిన మున్నా (22) వెల్డర్‌గా పనిచేస్తుంటాడు. అతని భార్య తస్లీమాతో గత రెండు మూడు రోజులుగా వివాదం నడుస్తోంది. తస్లీమ రెం డు రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్ళింది. ఇంట్లోనే ఒంటరిగా ఉంటున్న మున్నామనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా మున్నా విగతజీవిగా కనిపించాడు. దీంతో నవాబుపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## మురుగు కాలువల పూడికతీత



**వింజమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జై భీమ్ నగర్‌లో పూడిపోయిన మురుగు కాలువలను పూడిక తీయించారు. పంచాయతీ కార్యని ర్వహ ణాధికారి కే.రామారావు ఆధ్వర్యంలో పూడిక తీయి ంచి కాలువలను పరిశుభ్రం చేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రాంతాలలో మురుగు నీటి కాలువలు పరిశు భ్రంగా లేకపోతే దోమలు వృద్ధి చెంది అనారోగ్య పరిస్థితులు ఏర్పడ తాయని ఆయన అన్నారు. అందుకే కాలువలు పరిశుభ్రంగా చేయాలని ఉద్దేశంతో ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిల్వ లేకుండా చేసేందుకై చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇక్కడే కాకుండా పంచాయతీలో ఎక్కడైనా మురుగునీరు నిల్వ ఉంటే ఆ నీటిని తరలించేందుకు చర్యలు తీసుకొని పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాయుడు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వివక్షకు దారి తీస్తున్న శాసనాలు పట్ల చర్యలు తప్పవు



**ఉదయగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** డాక్టర్ జస్టిస్ పున్నయ్య కమీషన్ నివేదిక ప్రకారం షెడూ ్యల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగులు జాతుల ప్రజలపై వివక్షత, అంటరానితనం, అత్యాచా రాలు, దాడు లు అరికట్టే దిశగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెం.128 ప్రకారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సోమవారం ఉదయగిరి మండలం జి.చెర్లోపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామసభను ఏర్పాటు చేసిన మండల తహసీల్దార్ ఎల్.రామ్మోహన్ అధ్యక్షతలో పోలీసు బలగాల మధ్య ఎస్సీ కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ఈ మేరకు పౌర హక్కుల దినోత్సవం గ్రామ సభకు ప్రత్యేకంగా విచ్చేసిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్, సీనియర్ న్యాయవాది ఆరవ దొరస్వామి, దుడ్డు రమేష్‌బాబు. ఈ మేరకు తహసీల్దార్ రామ్మోహన్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అందరితో కలిసి ఎస్సీ కాలనీలో ఈ దినం పౌర హక్కుల దినోత్సవం గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వారి ప్రత్యేకమైన సూచనల మేరకు జి.చెర్లోపల్లి గ్రామంలో తలెత్తిన ఇరు వర్గాల సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడతామని, భవిష్యత్తులో హిందూ శాసనాలు పట్ల దేవుళ్ళ పేరుతో కట్టుబాట్లు వంటి వివక్షతను స్థానిక దళితులపై ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపక తప్పదని తెలిపారు. ఎస్సై ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దేవుళ్ళ పేరుతో కులాల మధ్య వర్గ విభేధాలు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. గ్రామంలో శాంతియుత వాతావణంలో అన్ని కులాల వర్గాలు వారు స్నేహభావంతో ఉండాలని సూచించారు. జి.చెర్లోపల్లి గ్రామ సమస్యలు తలెత్తడానికి కారకులైన గ్రామ సర్పంచ్ కుమారుడు శ్రీనివాసులు తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడిన జిల్లా విజిలెన్స్ కమిటీసభ్యులు శేషం సుదర్శన్. అనంతరం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు కుల వివక్ష నిర్మూలనపై పోలీసులు బలగాల మధ్య ఎస్సీ ప్రజలతో పౌర హక్కుల దినోత్సవం అవగాహన ర్యాలీగా పర్యటించిన అధికారులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పలు సమస్యలను గుర్తించారు. జి.చెర్లోపల్లి ఎస్సీ కాలనీలో ప్రధాన సమస్యలు హిందూ శాసనాలు పట్ల గ్రామాల్లో తలెత్తిన వివాదంపై ఎంపీడీవో గ్రామ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆరు నెలల నుంచి నేర్పియోగం ఉన్న వాటర్ ట్యాంకును వెంటనే పరిష్కరించి సకాలంలో ఎస్సీ కాలనీకి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి దొడ్లు వేసిన వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. సీసీ ఒడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో వీధి లైట్లు, సమస్యను కూడా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీలకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధి హామీ పథకం పనుల అవినీతిపై నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కార్యవర్గం సభ్యులు దుడ్డు రమేష్‌బాబు, ఎన్జీవో ప్రతినిధులు పీవీ రమణయ్య, ఉదయగిరి మండల ఎస్సీ, ఎస్టీనాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొనడం జరిగింది.

## డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ ఆవిష్కరణ



**ఉదయగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని వైసీపీ కార్యా లయంలో మండల కన్వీనర్ కొండా రాజగో పాల్‌రెడ్డి డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్‌ను మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలతో డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కార్యకర్తలకు అన్యాయం జరిగినా డిజిటల్ బుక్ ద్వారా సమస్యలు తెలపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలని మండల కన్వీనర్ రాజగోపాల్‌రెడ్డి కోరారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అఘాయిత్యాలు జరుగుతున్న దానివలన ఈ బుక్‌ను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్, వరికుంటపాడు మండల టీడీపీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు జన్మదిన వేడుకలు వింజమూరులోని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కార్యాలయం నందు వందలాది మంది అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చంద్ర మధుసూదన్‌రావుకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు కాకర్ల సురేష్ తెలియజేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు, టీడీపీ నాయకులు చంద్ర మధుసూదన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, నేతలు శ్రీకాంత్ యాదవ్, మధు, పోకా మహేష్, పొద మాధవ్, వెంకటయ్య, వరికుంటపాడు మండలం నుంచి ముజ్జే లక్ష్మీనారాయణ, ఆరెకొండ వెంకటరత్నం, భారీగా చంద్ర అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అలంకారంలో చింతలామ్మ అలంకాలమ్మ అమ్మవారు



**అనంతసాగరం, సెప్టెంబరు30, ప్రభా తవార్త :** మండలంలోని లింగంగుంట లోని శ్రీచింతాలమ్మ అంకాలమ్మ అమ్మ వారి ఆలయంలో మంగళవారం 9వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వైసిపి నాయకులు కేతా రాఘవరెడ్డి దం పతులు ఉభయకర్తలుగా వ్యవహరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దుర్గాష్టమి సదర్భంగా అమ్మ వా రికి పట్టువస్త్రాలు సమర్పించి, కనకదుర్గ అలంకారంతో అమ్మవారికి ఆలయంలో హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కామిరెడ్డిపాడులోని అమ్మవారి ఆలయంలో బుట్టి భారతమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు , హోమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కావలి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారిని మరియు శ్రీ సరస్వతిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు పాగొండ మోహన స్వామి ఎమ్మెల్యేకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఆలయ కమిటీ బాధ్యులు పల్లపు మోహన్ మరియు సభ్యులు ఎమ్మెల్యే దగుమాటికి ఘనస్వాగతం పలికారు. కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ఎమ్మెల్యే దగ్గుమాటి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఎమ్మెల్యే దగుమాటి సరస్వతీదేవి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.

## రెడ్‌బుక్ అంటున్న వారికి డిజిటల్ బుక్ చూపిస్తాం



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్షలా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ తీసుకు రావడం జరిగిందని కోవూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కొండూరు అనిల్‌బాబు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ,ఏపీఎ ల్‌డీఏ చైర్మన్ విజయకుమార్, జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి,లు తెలిపారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. వైసీపీ కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలన్నారు. దీనిలో నమోదైన కేసులపై వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా తీసుకువచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చేయడం జరుగుతుందన్నారు. అన్యాయాలను రికార్డు చేసేందుకే ఈ డిజిటల్ బుక్ అందుబాటులోకి వచ్చిందన్నారు. పోర్టల్ ఐవీఆర్ఎస్ పద్ధతిలో కూడా ఫిర్యాదు చేయవచ్చని లేదా 040-49171718 అనే నెంబర్ ద్వారా కూడా రికార్డు చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రెడ్ బుక్ అనే వారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో త్వరలో చూపించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 మాసాలు కేవలం వైసీపీ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక అల్లాడిపోతున్నారన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు పడక తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు ఇష్టానుసారం పెంచి తీరా విద్యుత్ నియంత్రణ మండలి మొట్టికాయ వేయడంతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల ప్రకారమే ఈ డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని వైసీపీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే 16 నెలలు పూర్తయిందని, మరో 3 సంవత్సరాలు ఇట్టే ముగిసిపోతాయన్నారు. మరలా వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ అంటూ వైసీపీ నాయకులను , కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, చివరకు సీనియర్ అధికారులు సైతం ఈ కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు అండ అని, ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సీనియర్ పార్టీ నాయకులు చెంచురెడ్డి, శ్యామాచార్యులు, విజయసేనారెడ్డి, జుబేర్ బాషా, గాజుల మల్లికార్జునరావు, జానా గౌడ్, గయాజ్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ క్యూఆర్ కోడ్ పరపత్రాలను ఆవిష్కరించారు.

## దుర్గాదేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ

**రాపూరు, సెప్టెంబరు30ప్రభాతవార్త :** ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజైన మంగళవారం రాపూరులో వాసవీ అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, పూజలు, పూలాంగి సేవ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి దుర్గాదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరులోని ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, శ్రీ లలితా సహస్రనామార్చన, దేవి ఖడ్గమాల కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని దుర్గాదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మెంటా నారాయణ ఆధర్యంలో పెద్ద ఎత్తున అర్యవైశ్యులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ముచ్చేలి మునుస్వామి, ముచ్చేలి మణి కుమార్ నాగమణి, ముచ్చేలి శ్రావణ్ కుమార్ పావని, ముచ్చేలి నితిన్ కుమార్, ముంజులూరు నాగరాజు హేమావతి, వాసవ్, బిందు, మంజులూరు కుమారిలు వ్యవహరించారు.

## అనారోగ్యవంతులకు ఆర్ధిక సహాయం



**సీతారామపురం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పలు అనారోగ్య సమస్యల కారణంగా భాదపడుతున్న వారిలో నలుగురుకి సుమారు 2 లక్షల 90 వేల రూపా యాలు చెక్కులను బాధితులకు మంగళవారం వింజమూరులోని ఎమ్మెల్మే కాకర్ల సురేష్ క్యాంపు కార్యాలయంలో శాసనస భ్యుడు కాకర్ల సురేష్ చేతులు మీదుగా బాధితులకు అందజేయడం జరిగి ంది. సీతారామపురం పంచాయితీకి చెందిన లక్కీ నరసింహులు, కృష్ణ కాశీయ్య, గెంట్లైన సుబ్బయ్య, చిన్న నాగంపల్లి పంచాయితీకి చెందిన మేడం రామయ్యలకు చెక్కులను అందజేయడం జరిగింది. సీతారామపురం పంచాయితీలోని బెస్తకాలనీ కి చెందిన లక్కీ నరసింహులకు అత్యధికంగా సుమారు లక్షా 18 వేల రూపాయాలు చెక్కును ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందించారు. చెక్కులు అందుకున్న బాధితులకు ఎమ్మెల్మే కాకర్ల సురేష్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. మండల టిడిపి కన్వనర్ కప్పా ప్రభాకర్‌రాజు, టిడిపి కో ఆర్డినేటర్ చింత శ్రీను, సొసైటీ అద్యక్షులు సోమన బోయిన రాజశేఖర్ నాయకులు మొత్తం శెట్టి చెన్నకేశవులు, గాజుల పల్లి చంద్రారెడ్డి పిడుగు రమేష్ ,పసుపులేటి వికాస్ బాబు, దేవర వెంకటేశ్వర్లు, మద్దినేని ఆదెయ్య, తురకా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## అవక్ర విక్రముడు శ్రీరామచంద్రుడు





**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీమద్ రామాయణ ప్రవచన కార్యక్రమాలను ఆశ్రమ పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ రావణ యుద్ధంలో కుంభకర్ణుడు ఇంద్రజిత్ మరణించిన తర్వాత స్వయంగా రావణాసురుడే యుద్ధానికి దిగడం జరిగింది. ఈ యుద్ధంలో శ్రీరామ చంద్రుడు బ్రహ్మాస్త్రంతో రావణుడి హృదయాన్ని బేధించి విభీషనుడిని లంకకు రాజుగా పట్టాభిషేకం చేశారు. పుష్పకవిమానంలో అయోధ్యకేగిన శ్రీరామచంద్రులను భరతుని సమక్షంలో తిరిగి పట్టాభిషేకం చేశారన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు రామచంద్రుడు తమ కర్తవ్యంగా భావించారన్నారు. యుద్ధ రంగంలో మరణించిన వారందరినీ ఇంద్రుడి అనుగ్రహంతో శ్రీరామ చంద్రుడు బ్రతికించారన్నారు. ఈ యుద్ధ విశేషాలను బట్టి శ్రీరామ చంద్రుడు శత్రువులకు సైతం అభియప్రదాత అని, అవక్ర విక్రముడు అని తెలుస్తుందని ఆస్థాన పండితులు భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన యుద్ధ కాండలో జరిగిన విశేషాలను భక్తులకు అర్థమయ్యే రీతిలో విశదీకరించారు. ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరితీర్థ స్వామి, ఆస్థాన పండితులు అవధాని కోట రాజశేఖర్, ఆశ్రమ ఉత్తరాధికారి శ్రీ రామకృష్ణ, శ్రీ రామతీర్థ స్వామి, శ్రీ పురుషోత్త తీర్థ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నందికేశ్వర కూచిపూడి నాట్య పురస్కారాలు అందుకున్న చిన్నారులు



**కావలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** నెల్లూరు టౌన్ హాల్ నందు శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాక్షేత్రం వారు నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు లి ఖిత.గంగపట్నం తన శిష్యులు చిన్నారి ఈతముక్కల.క్రిష్ణప్రియ, పాముూరు మోక్తిక సాయిశ్రీ,,పాముూరు సుగాత్రిక సాయిశ్రీ, చీదెళ్ళ తణన్య,హన్విక, భవిష్య, దాక్షాయణి,శివ తనుశ్రీ లో చేత చేయించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువు డాక్టర్ దేగల సాంబశివరావు మాట్లాడారు అతి చిన్న వయసులోనే కూచిపూడి నాట్యంలో ఎం ఎ చేయడమే కాకుండా సంయుక్త నృత్య కళా నిలయాన్ని ప్రారంభించి కూచిపూడి కళలను, సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు లిఖిత గంగపట్నం మాట్లాడారు తన తండ్రి ఆటో డ్రైవరైనప్పటికీ తనకు ఇష్టమైన కళను నేర్పించారని అన్నారు. తాను ఈ స్టేజికి రావడానికి తన తల్లి దండ్రుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. మా సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులకు అవకాశాన్ని కల్పించిన డాక్టర్ దేగల సాంబశివరావుకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అంతరించి పోతున్న కళలను బ్రతికిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం చిన్నారులకు పురస్కారాలు అందజేశారు.

## మహాలక్ష్మి దేవి అలంకారంలో చాముండేశ్వరి
























**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహా దేవి దేవస్థానంలో శరన్నవ రాత్రుల దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం అష్ట మి పర్వదినం సందర్భంగా అమ్మవారు మ హాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కుని ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను కుంకుమ పూజలను సాంప్రదా యబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. పూల అలంకరణ దాతగా దివంగత పులి చంద్రశేఖర్‌రావు, పులి వెంకటేశ్వర్లు వ్యవహరించారు దేవాంగ సంక్షేమం సంబంధించిన సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు.

**– ఆకట్టుకున్న బొమ్మల కొలువు** అమ్మవారి దసరా ఉత్సవాల సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం ప్రత్యేకంగా చొరవ తీసుకుని బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. నెల్లూరుకు చెందిన శారద క్రియేషన్స్ వారిచే ఈ బొమ్మల కొలువును అత్యంత వైభవంగా అందరికీ ఆకట్టుకునే రీతిలో ఏర్పాటు చేయడం గమనార్హం.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శరన్న వరాత్రులు, దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా మంగ ళ వారంప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## దుర్గాదేవి దేవి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభా తవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధానఅర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు.



మంగళవారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శాంతినగర్ ప్రాంతం నుంచి ప్రత్యేక మంగళవాయిద్యాలు, కీలు గుర్రాలు, బాణాసంచా, నైవేద్యాలతో సాంప్రదాయబద్దంగా కన్నులపండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగాఅలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా శాంతినగర్ గ్రామ స్తులు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు మల్లికార్జున్‌రెడ్డి, పసాద్ భక్తులు ఉన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్దంగా సాగు తున్నాయి. మంగళవారం అమ్మవారికి ఆల య ప్రధాన అర్చకులు అవధానం నందకి షోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. అమ్మవారు మంగళవారం మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి పాదర్తి రామకోటయ్య -శంకరమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సుబ్బయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, వెంకటసుబ్బయ్య, భక్తులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పలు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు భక్తులను అలరింపజేశాయి.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 30ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలోనవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. మంగళవారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూలంగిసేవ, పల్లకిసేవ కార్యక్రమాలనుచేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా సన్నపురెడ్డిరమణారెడ్డి-శీనమ్మ, కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డిలువ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలుఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

## కుబేర అలంకారంలో అమ్మవారు



**కోవూరు, సెప్టెంబరు30 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి అమ్మవారి అలంకారంలో మంగళవారం దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి గణపతి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు పట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు కుబేర కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పన్నెం శ్రీనివాసులు, బుద్ధి భీమేశ్వరరావులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాంగసంక్షేమం అధ్యక్షులు పిచ్చిక మధుసూద న్‌రావు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, భక్తులు ఉన్నారు.

## భారీ స్థాయిలో ఊరేగింపు



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా 7 రోజు మంగళవారం గ్రామ దేవత నాగవరపమ్మకు శాంతినగర్ గ్రామస్తులుఆధ్వర్యంలో రాత్రి ఊరేగింపుగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, దప్పుల మోతతో ఊరేగింపు సాగింది. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శాంతినగర్ గ్రామస్తులుఆధ్వర్యంలో చేపట్టారు. ఆలయ ఉత్సవ నిర్వహణ కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసి ఉన్న శ్రీరామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో శరన్నవరాత్రుల దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం అష్టమి పర్వదినం సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారుఅమ్మవారి దసరా ఉత్సవాల సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం ప్రత్యేకంగా చొరవ తీసుకుని బొమ్మలకొలువు ఏర్పాటుచేశారు. ఈ బొమ్మల కొలువు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. నెల్లూరుకు చెందిన శారద క్రియేషన్స్ వారిచే ఈ బొమ్మల కొలువునుఅత్యంత వైభవంగా అందరికీ ఆకట్టుకునేరీతిలో ఏర్పాటుచేయడం గమనార్హం.

## మహిషాసురమర్దని అలంకారంలో ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో కొలువైవున్న శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు మహిషాసురమర్దని అలంకారంలో భ క్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కీర్తిశేషులు నున్నా పెంచల య్య, భార్య ఆదిలక్ష్మమ్మ, జ్ఞాపకార్థం కుమారుడు సుధాకర్‌రావు భార్య విజయలక్ష్మీ, మనుమడు జగదీష్ జగదీష్, మనుమరాలు వాయిగుండ్ల తేజశ్విని భర్త అభిలాష్, కుమారుడు వెంకటసాయి, రెయానషా వ్యవహరించారు. ప్రత్యేకంగా పూలంగి సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాలను ఆలయ అద్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి, దే వస్థానం పాలక వర్గ సభ్యులు గౌరవ అద్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకట శేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, అద్యక్షులుబండారు వేణుగో పా ల్, ఉపాధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య ( సివిఆర్ ) కార్యదర్శి సరాబు వెంకటనాగేశ్వరరావు, సహాయకార్యదర్శులు కూరపాటి శశికు మార్, బల్లాని వెంకటరామయ్య, కోశాధికారిఅమర్తలూరు రాజా రమేష్, ఉపకోశా ధికారి సరాబునాగేంద్రప్రసాద్, కమీటి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## దుర్గాదేవి అవతారంలో రాజరాజేశ్వరిదేవి



**బిట్రగుంట సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మండలం విశ్వనాధరావుపేటలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం లో వెంచేసిఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవిని శరణవరాత్రులలో భాగంగా మంగళవారం కనకదుర్గ దేవిగా అలంకరణ చేసారు. మహిళభక్తులు అమ్మవారి సామూ హిక కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బో గోలులోని స్వర్గీయ బచ్చు అమర చారి టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించ పడుతున్న శ్రీ శిరిడీ సాయిబాబా మందిరంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న నవరాత్రులలో భాగంగా అమ్మవారిని దుర్గా మాత గా అలంకరణ చేసి సామూహిక కుంకుమ అర్చన చేసారు. గత వారం రోజులు గా జరుగుతున్న నవరాత్రి వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఏర్పాటు చేసిన బొమ్మలకొలువును తిలకిస్తూ తన్మాయత్వము పొందుతున్నారు.

## వేణుగోపాలస్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త–విద్య :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా య ణరెడ్డి మంగళవారం మూలా పేటలోని ప్రముఖ వేణుగోపాలస్వామి ఆలయంను సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాల మధ్య మంత్రికి ఘనంగా స్వాగతంపలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్థానిక మూలాపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సుమారు 16.7కోట్ల రూపాయలతో దేవస్థానం పున:నిర్మాణ పనులుపరిశీలించారు. ఆలయ పనర్నిర్మాణ పనులను, ప్రణాళికలను కూలంకుశంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అక్టోబర్ 29వ తేదీన బుధవారం 11.18 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా పునర్నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ స్థపతి, ఇంజనీర్లు హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈవో, సిబ్బంది పాల్గొన్నారు. తొలుత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మొత్తం 3,07, 543 మంది పింఛనుదారులకు రూ.133.70 కోట్లు పంపిణీ చేయబడనున్నటు డిఆర్డిఏ పిడి నాగరా జ కుమారి ఓ ప్రకటనలోతెలిపారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు, అక్టోబర్ 1వ తేదీ ఉదయం 7.00 గంటల నుండే సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేయనున్నారని. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. నాగరాజ కుమారి పింఛన్ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## జొన్నవాడకు చేరుకున్న మహాపాదయాత్ర



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** నెల్లూరు నుండి జొన్నవాడకు శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయం వరకు అమ్మవారి భక్తులు ఆలయ దాత మల్లికార్జుననాయుడు ,ప్రమీలమ్మ, దంపతులు, ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు, త్రినేష్‌రెడ్డి, స్వాతి దంపతులతో కలిసి మహాపాదయాత్ర నిర్వహించారు. సుమారు 150 మందితో ఈ పాదయాత్ర చేసి అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కామాక్షితాయిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కుటుంబసభ్యులు శ్రేయాభిలాషులు, వారి వర్కర్స్ తో మహా పాదయాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం నుండి పాదయాత్ర చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. సరస్వతీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడం శుభ పరిణామని అన్నారు. రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఈ మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టామని తెలిపారు. తాను రెండు పర్యాయాలు జొన్నవాడ కామాక్షమ్మ ఆలయానికి చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో దాత సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులతోపాటు హైదరాబాద్ వాస్తవ్యులు కొలను రాజారెడ్డి పూజిత దంపతుల చేతుల మీదుగా మహా కుంభిభిషేకం నిర్వహించామని తెలిపారు. విజయేంద్ర సరస్వతీ స్వామి సారద్యంలో 250 మంది అర్చకులతో కుంభాబిషేకం చేయించామన్నారు. దాతల సహకంతో ఆలయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. దసరా ఉత్సవాలలో మౌన దీక్షలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తుల కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అభివృద్ది కి సహకరించిన దాతలకు స్వామి అమ్మవార్ల కృపాకటాక్షలు ఉండాలని ఆయన కాంక్షించారు. అనంతరం మల్లికార్జుననాయుడు మాట్లాడుతు నెల్లూరు నుండి జొన్నవాడ కామాక్షితాయి ఆలయం వరకు దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మహాపాదయాత్ర చేయడం జరిగిందన్నారు. కామాక్షమ్మ కృపా కటాక్షలతో పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. పాదయాత్ర చేసి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామి అమ్మవార్ల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన శ్రీవివేకానంద పాఠశాల విద్యార్థులు



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్దులు విశాఖపట్టణంలో త్వరలో జరగనున్న రాష్ట్రస్దాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికనట్లు కరస్పాండెంట్ ఏ.రామసుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమాలు ఆయన మాట్లాడుతు విద్యార్దులు విద్యతోపాటు క్రీడల్లో ప్రోత్సహించడంలో తమ పాఠశాలకు చెందిన ఆర్.టాన్సీ, షేక్ జాకీర్ ఆలీ, యమ్. జసికా రాణి జిల్లా స్దాయి సాఫ్ట్‌బాల్ పోటీల ఎంపికలో ప్రతిభ చూసి రాష్ట్ర స్దాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో కూడా ఉత్తమంగా రాణించి జిల్లాకు, పాఠశాలకు కీర్తి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం విద్యార్దులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్, పిఇటి ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా కృష్ణయ్య ప్రమాణస్వీకారం



**చేజర్ల సెప్టెంబర్30 ప్రభాతవార్త** రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా బత్తల కృష్ణయ్య విజయవాడలోని బిసి సంక్షేమ భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోనిశాసనసభ్యులు పార్దసారధి ,రాష్ట్రవడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఆదోని శాసనసభ్యులు పార్దసారది రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావును శాలువాలతో బత్తల కృష్ణయ్య వారిని ఘనంగా నిర్వహించారు. బత్తల కృష్ణయ్యను వారు ఇరువురు శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతు వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా నియమించినందుకు కూటమి ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. వడ్డెర కార్పోరేషన్ ద్వారా వెనుక బడినటువంటి పేదారికి తన వంతు సాయిశక్తుల కృషిచేస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు నియోజకర్గం నుండి బిజెపి నాయకులు భారీగాతరలివెళ్లారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా బిజెపి అద్యక్షులు వంశీదర్‌రెడ్డి, చేజర్ల మండలం బిజెపిఅద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి, బిజెపి నాయకులు జగ్గారెడ్డి, శివారెడ్డి, కామంచి భద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## దోపిడి, పీడనలు లేని క్యాస్ట్ లెస్ సొసైటీని నిర్మించాలి




**సైదాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** దేశంలో దోపిడి, పీడనలు లేని క్యాస్ట్ లెస్ సొసైటీని నిర్మించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య తెలిపారు. సైదాపురంలోని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో సత్యశోదక్ సమాజ్ 152వ ఆవిర్భావ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ హిందూ ఫాసిజం జడలూనుకుందని, దేశంలో ప్రైవేటు జాడ్యంతో బుసలు కొడుతుందన్నారు. దళితులు, పేదలరాజ్యాంగ హక్కులు కాలరాసి వేయబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలనిపోలయ్య డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు కే.చెంగలరావు, ప్రగతి శీల మహిళా నాయకురాలు బి.మమత, నవకోటి, అనిల్ పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త– విద్య :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భా గంగా 9వ రోజు మంగళవారం శ్రీ కన్య కాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులను కను విందు చేశారు. అనంతరం దుర్గాష్టమి, కుంభం పోయుట, మూలవర్లకు కుంకు మతో, నిమ్మకాయలతో అలంకారం తదితర పూజా కార్యక్రమాలని వైభవంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ కోటగురు బ్రహ్మం, దేవస్థానం కార్యనిర్వాహక అధ్యక్షులు శేగు షణ్ముఖరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముది వర్తి లక్ష్మీ మ్మ కామాక్షి అన్నమాచార్య సంగీత విభావరి, వాద్య సంగీత విన్యాసం కార్యక్రమాలు వైభవంగానిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా డాక్టర్ కొలపర్తి సుబ్రహ్మణ్యం, సీతాలక్ష్మి మ్మ కుటుంబ సభ్యు లు, అనుమాలశెట్టి కిషోర్, వాణి కుటుంబ సభ్యులు, మాలకొండయ్య, రజనీప్రియ కుటుంబ సభ్యులు వ్యవ హరించారు. దేవస్థానం ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఒమ్మినజనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనే యులు కమిటీ సభ్యులు రాజా హజరత్‌బాబు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, కొల్లి పాకుల సురేష్ బాబు, తన్నీరు కిషోర్‌కుమార్, పొడమాల రమేష్, దర్శి వెంకట జయప్రకాష్, చాటకొండ

## సరయు హీరో షోరూంలో దసరా, దీపావళి ఆఫర్ల ధమాకా

### లక్కీడ్రా లో బైక్స్, ఐఫోన్స్, ఏసీలు గెలుచుకునే అవకాశం
### డైలీ డ్రా లో విజేతలకు 50 గ్రాముల వెండి కాయిన్స్ బహూకరణ



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభా తవార్త– విద్య :** ఈ దాసరా, దీపావలి పండుగలని పురస్కరించుకుని వినియోగ దారులకి మరింత చేరువ ఐఎందుకు ఆఫర్ల ధమాకాని తమషోరూంలో ప్రారంభించడం జరిగిందని సరయు హీరో షోరూం అదినేత అప్పల రాజ్‌కుమార్ (సరయురాజ్‌కుమార్) తెలి పారు. మంగళవారం అయన ప్రభాతవార్తతో మ ట్లాడారు. ప్రతిసంవత్సరం కంటేఎక్కువగా వినియోగ ధారులకి ఆఫర్లని అందిస్తున్నామన్నారు. ఈ పండుగల సీజన్‌లో బైక్స్ కొన్న వారికి లక్కీడ్రా తీసి గెలుపొందిన వారి మొదటి బహుమతిగా బైక్, రెండవ బహుమతిగా ఐఫోన్, మూడవ బహుమతిగా 1.5టన్ను స్ప్లిట్ ఎసిల ఇవ్వను న్నామన్నారు. అలాగె డైలిడ్రాలో మొత్తం 45 మంది విజేతలకి ఒక్కొక్కళ్ళకి 50 గ్రాముల వెండి కాయిన్ అందించనున్నామన్నారు. అలాగె ప్రతి బైకు కొనుగోలుపై ఉచిత ప్రమాదబీమా, ఎక్స్ట్రా ఫిట్టింగ్స్, హెల్మెట్ తోపాటు అదనపు బహు మతులని అందిస్తున్నామన్నారు. కేవలం 99 రూపా యల డౌన్ పేమెంట్ తో నుతనవాహనాన్ని ఇంటికి తీసుకువెళ్లే అవకాశం కల్పి స్తున్నామని పెర్కొన్నారు. వాహన సేల్స్ లోనే కాకుండా సర్విస్‌లో కూడా సర యు హీరో నెంబర్ వన్‌గాఉందని, వినియోగ దారులకి నమ్మకమైన సర్విస్ అందిస్తునామని తెలిపారు. ఈ దసరా దీపావలి లో తమ హీరో బైక్స్‌ని కొనుగోలు చూసి పండుగలని మరింత సంతొషంగా జరుపుకోవాలని, వినియోగ దారులు తమని ఆదరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.